SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 16 మే 2023

పెట్టుబడి తప్ప... గిట్టుబాటు లేదు!

★ పెరుగుతున్న సాగు వ్యయాన్ని స్వయంగా తెలుసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్
★ ఖర్చుల వివరాలను జనసేనాని ముందు ఉంచిన రైతులు
★ ప్రతి పంటకు రూ.10 వేలు నష్టం వస్తోందని లెక్కలు
★ వాస్తవ పరిస్థితి చూసి చలించిపోయిన జనసేన అధ్యక్షులు
★ వైసీపీ పాలనలో మరింత దిగజారిన రైతు బతుకు
★ రైతు భరోసా కేంద్రాల్లో సేవలు సున్నా

ఓ కౌలు రైతు ఆవేదన ఇదీ... శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఎదుట వ్యవసాయం ఎంత దండగమాలిన వ్యవహారంగా మారిపోతోందో లెక్కలతో సహా చెప్పిన సజీవ సాగు చిత్రం. తూర్పుగోదావరి జిల్లా అవిడి గ్రామ రైతు శ్రీనివాసరావు రాజమండ్రిలో ఇటీవల జనసేన అధ్యక్షునితో సమావేశం అయినపుడు చెప్పిన ఖర్చుల కథ విని శ్రీ పవన్ కళ్యాణ్ గారి కళ్లు చెమర్చాయంటే వ్యవసాయం ఎంత భారంగా మారుతోందో అర్థం చేసుకోవచ్చు.

★ వరి సాగు ఖర్చులు ఇలా.. (విత్తు నాటే దగ్గర నుంచి పంటను మిల్లరుకు పంపే వరకు ఎకరా భూమికి)

* విత్తనాలు – రూ.1500
* ఆకుమడి – రూ.1500
* ఊడుపు కోసం – రూ.5000
* కలుపు మందులకు – రూ.1000
* యూరియా కోసం – రూ.8000
* పురుగుల మందుల స్ప్రే – రూ.10000
* గట్లు శుభ్రం చేయడానికి – రూ.1000
* కలుపు తీతలకు – రూ.2,500
* కోత మిషన్ కు – రూ.6000
* ధాన్యం ఎండబోయడానికి – రూ.2000
* హమాలీ ఖర్చులు – రూ.2000
* దమ్ముకు – రూ.3000
* రవాణా, లేబర్ ఛార్జీలు – రూ.5000
* కౌలు డబ్బులు – రూ.20,000

మొత్తం సాగు ఖర్చు ఎకరాకు – రూ. 68,500

ఎకరాకు సరాసరి దిగుబడి 45 బస్తాలు లెక్క వేసుకుంటే 75 కేజీల బస్తా రూ.1300 చొప్పున తీసుకుంటున్నారు. అంటే 45 బస్తాలకు కలిపి రూ.58,500లు మాత్రమే వస్తోంది. అంటే ప్రతి పంటకు రైతుకు ఎకరాకు రూ.10,000 నష్టం వస్తోందన్న మాట.

* ఏటికేడు వ్యవసాయ పెట్టుబడి పెరిగిపోతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ధరల్లో బాగా వ్యత్యాసం కనిపిస్తోంది. అయితే దానికి తగినట్లుగా రైతుకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అవే పాతతరం ధరలు.. అదే పాతతరం వ్యధలు. చేస్తే వ్యవసాయం.. లేకుంటే కూలీపనులు.. అదీ చేతకాకపోతే వలస వేదనలు తప్ప రైతులకు ఒరిగేదేమీ ఉండటం లేదు. ఫలితంగా గ్రామాల్లో రైతులు చితికిపోతున్నారు.
* మనకు తెలియడం లేదు కానీ... రాన్రాను వ్యవసాయం చేసే రైతుల సంఖ్య దేశవ్యాప్తంగా ఏటా సగటున 0.60 శాతం తగ్గుతోందని అంచనా. ఇది చాలా వేగమైన మార్పు. నాణ్యమైన వంగడాలు వస్తున్నప్పటికీ, వాటిని సాగు చేసే రైతుల సంఖ్య ప్రతి ఏడాది తగ్గిపోవడం రానున్న అది పెద్ద ఉపద్రవాన్ని సూచిస్తోంది.
* కౌలు రైతులకు వ్యవసాయంలో మిగిలేదేమీ ఉండటం లేదు. దీనికి తోడు ప్రభుత్వాలు వారికి ఎలాంటి సాయం అందించడం లేదు. ఫలితంగా కౌలు రైతులు సాగు పెట్టుబడి కోసం అప్పులు చేయడం, తర్వాత ఏ మాత్రం నష్టం వచ్చినా పీకల్లోతు అప్పుల్లో మునిగిపోతున్నారు. ఫలితంగా గత నాలుగేళ్లలోనే అధికారికంగా 1300 మంది ఆత్మహత్య చేసుకుంటే, లెక్కల్లోకి రాని వారు దానికి మూడింతలు ఎక్కువగా కనిపిస్తున్నారు.
* పంట అమ్ముతున్న సమయంలో దళారీ వ్యవస్థ రాష్ట్రంలో రైతులను కుంగదీస్తోంది. రకరకాల కారణాలు చెప్పి పంటకు కనీస ధర రాకుండా వారు అడ్డుపడుతున్నారు. మిల్లర్ల చేతిలో కీలుబొమ్మలుగా మారి, రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. వర్షాలు వచ్చే సమయంలో తేమ పేరు చెప్పి, రబీ ధాన్యానికి నూక పేరు చెప్పి రైతు తెచ్చిన ధాన్యంలో కోత వేస్తున్నారు. ఫలితంగా ప్రతి 75 కేజీల బస్తా మీద రైతు రమారమీ 5 కేజీలకు పైగా కోల్పోతున్నాడు.
* రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదు. రైతులు పంటను అమ్మే సమయంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏ పని జరగడం లేదు. వైసీపీ పాలనలో రూ.6,300 కోట్ల ప్రజాధనం వృథా చేసి కట్టిన ఈ కేంద్రాల్లో 32 సేవలు అందాల్సి ఉంది. అయితే ఇక్కడ సిబ్బంది జాడ కనిపించకపోవడం, వారు చెప్పింది మిల్లర్లు, దళారులు వినకపోవడంతో వారు చేతులెత్తేస్తున్నారు. కేవలం సాంకేతికంగా రైతు పండించిన ధాన్యం లెక్కలను తీసుకోవడానికి తప్ప, దాని తాలుకా స్లిప్పులు రాసి ఇవ్వడానికి తప్ప మిల్లర్లతో మాట్లాడే చర్యలు రైతు భరోసా కేంద్రాల్లో జరగడం లేదు. ఫలితంగా ఈ కేంద్రాలు కేవలం రాతిబొమ్మలుగానే మిగిలిపోయాయి.
* రైతు భరోసా కేంద్రాలు చాలా గ్రామాల్లో కనీసం తెరవడం లేదు. సిబ్బంది రావడం మాట దేవుడెరుగు... కేంద్రం ఎక్కడుందో కూడా అర్థం కాని పరిస్థితిగా తయారైంది. దీంతో క్షేత్రస్థాయిలో రైతులకు మద్దతు ధర రావడం లేదు. కేంద్రం ప్రకటించినట్లుగా క్వింటా ధాన్యం బస్తాకు రూ.2,050 ధర వచ్చినా, రైతుకు మేలు జరుగుతుంది. అదీ ఎక్కడా అందడం లేదు. నాణ్యత గల పంట వేసినా దానిని అమ్ముకోవడానికి నానా రకాల యాతన పడుతున్నారు.
* వాణిజ్య పంటల పరిస్థితీ అలాగే ఉంది. రాన్రాను సాగు పెట్టుబడి పెరిగిపోవడం ఒక ఎత్తయితే, నకిలీ విత్తనాల బెడద అధికంగా ఉంది. పత్తి, మిరప విత్తనాలు కోకొల్లలుగా నకిలీవి దర్శనం ఇస్తున్నాయి. దీనికి అడ్డుకట్టపడకపోతే రైతులు దివాళా తీసే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా గుంటూరు, ప్రకాశం జిల్లాల రైతులు నకిలీ విత్తనాల దెబ్బకు విలవిల్లాడుతున్నారు.
* కష్టాలకోర్చి పంటను పండిస్తే రైతులకు దక్కేది సున్నా. రైతు భరోసా డబ్బులను వేస్తున్నామని చెబుతున్న సర్కారు కనీసం కౌలు రైతుల లెక్కలు తీయడానికి కూడా ముందుకు రావడం లేదు. రాష్ట్రంలో 70 నుంచి 80 శాతం మేర కౌలు రైతులే కనిపిస్తుంటే, దానిని కనీసం పట్టించుకున్న దాఖలాలు, వారికి సాంత్వన చేకూర్చే చర్యలు రాష్ట్రంలో మచ్చుకైనా కానరాని పరిస్థితి కనిపిస్తోంది.

ఏటూరు రోడ్డు ప్రమాదం బాధాకరం

కడప – తాడిపత్రి ప్రధాన రహదారిపై ఏటూరు గ్రామం దగ్గర చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృత్యువాతపడటం ఎంతో బాధను కలిగించిందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకు వస్తున్న భక్తులు ఈ విధంగా ఘోర ప్రమాదం పాలవడం విషాదకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ఈ ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వరుసగా చోటుచేసుకొంటున్న ప్రమాదాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి రహదారి భద్రతపై ప్రత్యేకంగా చర్చించాలని శ్రీ పవన్ కళ్యాణ్ సూచించారు.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 16 మే 2023



రైతు నష్టపోతే పాలకుల్లో కదలిక లేదు...యంత్రాంగంలో స్పందన లేదు

* ముఖ్యమంత్రి గాఢ నిద్ర వీడాలి
* రైతుల పక్షాన జనసేన పోరాడుతుంది
* కొల్లిపర మండలంలో రైతుల్ని పరామర్శించిన శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: అకాల వర్షాలకు రైతులు పంట నష్టపోతే పాలకుల్లో కదలిక లేదు.. ప్రభుత్వ యంత్రాంగంలో స్పందన లేదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి గాఢ నిద్ర నుంచి మేల్కొని స్వయంగా పంట నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించి రైతాంగానికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు విత్తు నుంచి కొనుగోలు వరకు పెద్దన్నలా అండగా ఉంటానని చెప్పిన శ్రీ జగన్ రెడ్డి రైతుని నమ్మించి మోసం చేశారని తెలిపారు. ప్రతి గింజా కొనుగోలు చేసే వరకు జనసేన పార్టీ తరఫున రైతుకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రైతుల్లో భరోసా.. అధికారుల్లో కదలిక.. రైతు భరోసా కేంద్రాల్లో మార్పు వచ్చేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. సోమవారం కొల్లిపర మండల పరిధిలోని నందివెలుగు, చివులూరు, తుములూరు గ్రామాల్లో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను కలిశారు. పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "అకాల వర్షాలకు పంటలు పోయి రైతులు కష్టాలు పడుతుంటే ఈ ప్రభుత్వం స్పందించలేని పరిస్థితుల్లో ఉంది. క్షేత్ర స్థాయిలో వివరాలు తెలుసుకుంటే బాధ కలుగుతోంది. రాష్ట్రంలో ఏ జిల్లాకు వెళ్లినా ఇదే సమస్య. వ్యవస్థ మారితే మెరుగైన సేవలు అందుతాయని భావించిన రైతులకు ఈ ప్రభుత్వం నిరాశే మిగిల్చింది. రూ. 6 వేల కోట్లు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు ఏమయ్యాయో తెలియదు. ప్రతి గింజా కొంటామన్న ముఖ్యమంత్రి ప్రకటన పత్రికలకే పరిమితం అయ్యింది. కొల్లిపర మండలంలో విద్యుత్ ఘాతంతో ఏడు ఎకరాల్లో పంట, కుప్పలు కాలిపోతే ఇప్పటి వరకు అధికారులు తొంగి చూసిన దాఖలాలు లేవు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి రైతులకు అండగా నిలబడాలి. వారి నుంచి కనీస స్పందన లేకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

★ మద్దతు ధర దక్కితే చాలు అనుకొంటున్నారు

కొల్లిపర మండలంలో 6 వేల ఎకరాల్లో మొక్కజొన్న, వెయ్యి ఎకరాల్లో జొన్న పంటకు నష్టం వాటిల్లింది. ఇప్పటి వరకు పంట కొంటామని రైతు భరోసా కేంద్రాల నుంచి సమాచారం కూడా రాలేదు. గతంలో మార్కెటింగ్ యార్డుల ద్వారా పట్టాలు, వ్యవసాయ యంత్ర పరికరాలకు చేయూత అందించే వాళ్లం. ఇప్పుడు రైతుల్ని కనీస మద్దతు ధర దక్కితే చాలు మా బాధలు మేము పడతామనే స్థితికి తీసుకువచ్చారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టంతో కౌలు రైతు పూర్తిగా చితికిపోయాడు. ఈ ప్రభుత్వం వచ్చాక వేలాది మంది కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే శ్రీ పవన్ కళ్యాణ్ గారు రూ.5 కోట్ల విరాళం ఇచ్చి వారి కుటుంబాలకు లక్ష చొప్పున భరోసాగా ఇస్తూ ఆదుకుంటున్నారని అన్నారు.

* డెల్టా రైతులు చేసిన పాపం ఏంటో తెలియదు: రైతుల ఆవేదన

ఈ పర్యటనలో రైతాంగం తమ ఆవేదనను శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి తెలియచేశారు. రైతులు మాట్లాడుతూ "ప్రభుత్వం ఏవో పథకాల పేర్లు చెబుతుందిగానీ ఇలాంటి పరిస్థితుల్లో కనీస మద్దతు ధర అయినా చెల్లిస్తే రైతు బయటపడతాడు. యూరియా నుంచి అన్ని ధరలు పెరిగిపోయాయి. ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదు. జొన్న పంటకు రాయలసీమలో ఒక ధర.. డెల్టా ప్రాంతంలో ఒక ధర చెల్లిస్తున్నారు. డెల్టా రైతులు ఏం పాపం చేశారో తెలియడం లేదు. పట్టాలు ఇవ్వడం లేదు. ధర లేదు కదా అని మార్కెట్ యార్డుల్లో పెట్టుకుందామంటే ఆ పరిస్థితి లేదు. విద్యుత్ ఘాతంగా పంట కాలిపోతే ఇప్పటి వరకు అధికారులు తొంగి చూడలేదు" అన్నారు. ప్రభుత్వంలో కదలిక వచ్చే విధంగా పోరాటం చేస్తామని శ్రీ మనోహర్ గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీ బండారు రవికాంత్, పార్టీ నాయకులు శ్రీ ఇస్మాయిల్ బేగ్, శ్రీ తోటకూర వెంకట రమణరావు, శ్రీ జాకిర్ హుస్సేన్, శ్రీ పసుపులేటి మురళీకృష్ణ, శ్రీ దివ్వెల మధుబాబు, శ్రీ యర్రు వెంగయ్యనాయుడు, శ్రీ చదలవాడ వేణుమాధవ్, శ్రీ కిషోర్ రెడ్డి, శ్రీ గురవారెడ్డి, శ్రీ శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్: గ్రామీణ వైద్యులైన ఆర్.ఎం.పి., పి.ఎం.పి, కమ్యునిటీ పారామెడిక్స్... తమకు ఫస్ట్ ఎయిడ్ ప్రొవైడర్లుగా ప్రభుత్వ గుర్తింపు కోసం చేస్తున్న పోరాటాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువెళ్తానని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు తెలిపారు. ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అయ్యాక శ్రీ జగన్ రెడ్డి విస్మరించారన్నారు. సోమవారం మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ ఎక్స్ పీరియన్స్ మెడికల్ ప్రాక్టీషనర్స్ ఆసోసియేషన్ సభ్యులు శ్రీ మనోహర్ గారిని తెనాలిలో కలిశారు. అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 వేల మందికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో వైద్య విధాన పరిషత్ ద్వారా శిక్షణ, ప్రథమ చికిత్సలు చేయడానికి అర్హతలు కల్పిస్తూ జీవో జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. శిక్షణ పూర్తయినా తదుపరి వచ్చిన ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే క్రమంలో జూన్ 9న విజయవాడలో నిర్వహించే అఖిలపక్ష చర్చలో పాల్గొనాల్సిందిగా శ్రీ మనోహర్ గారిని కోరారు.

బేవరపేట బాధితులకు ఆర్థిక సాయం

శతఘ్ని న్యూస్: విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం బేవరపేటలో జనసేన కార్యకర్తలు తమ ఇళ్లకు జగనన్న స్టిక్కర్లు అతికించవద్దు అన్నందుకు వైసీపీ వాళ్ళు దాడులు చేసి గాయపరిచారు. వీరిలో ముగ్గురు తీవ్రంగా గాయాలపాలై ఆసుపత్రిలో చేరారు. వారికి వైద్య ఖర్చులు నిమిత్తం రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. ఇందుకు సంబంధించిన చెక్కులను సంబంధిత మండల అధ్యక్షుడికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అందించారు

వివోఏల సమ్మెకు జనసేన సంఘీభావం

శతఘ్ని న్యూస్:భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా ములకలపల్లి మండలంలో గత 28 రోజులుగా వివోఏల నిరువధిక సమ్మె నిర్వహించడం జరుగుతుంది. ఈ సమ్మెను పురస్కరించుకొని 15-05-2023న ములకలపల్లి మండల కేంద్రంలో వివోఏల ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల సమక్షంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో వివోఏలకు జనసేన పార్టీ నాయకులు సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన విభాగ సెక్రెటరీ గరికే రాంబాబు మరియు జనసేన పార్టీ ములకలపల్లి మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్ మాట్లాడుతూ వివోఏ లకు రోజువారి కూలీల లెక్కేస్తే రోజుకి 150 రూపాయలు మాత్రమే వస్తుందని ఇతర కూలి పనులకు పోయే వారికి 500, 600 రూపాయలు వస్తాయని మరి వీరికి ఈ 150 రూపాయలతో ఇల్లు గడవడం ఎంత ఇబ్బంది అవుతుందో ఆలోచించమని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించడం జరిగింది. మరియు వీరి డిమాండ్స్ కనీస వేతనం 26,000 ఇవ్వాలని వివోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పిఏఎఫ్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు ఐడి కార్డులు టిఏలు డిఏలు ఇవ్వాలి. మరియు యూనిఫార్మ్ స్టేషన్ ఎలివేన్స్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. వీరు అడిగినవన్నీ న్యాయ పరమైన డిమాండ్స్ అని వీరి సమస్యలను గుర్తించి పరిష్కరించని పక్షంలో వివోఏలు చేసే ప్రతి పోరాటంలో జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ములకలపల్లి మండల కార్యదర్శి బాణావత్ రవికుమార్ జగన్నాధపురం గ్రామ కమిటీ నాయకులు కుంజ పాపారావు పుసుగూడెం గ్రామ కమిటీ నాయకులు బోడ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 16 మే 2023



పలు కుటుంబాలను పరామర్శించిన గురుదత్

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, రాజానగరం గ్రామానికి చెందిన జనసైనికుడు మచ్చ శివ నాగు మరియు తన స్నేహితుడు ప్రమాదంలో గాయాలపాలై జి.ఎస్.ఎల్ హాస్పిటల్లో వైద్య చికిత్స పొందుతున్న వారిని జనసేన పార్టీ తరుపున రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్ పరామర్శించడం జరిగింది. అనంతరం రాజానగరం మండలం, పాత తుంగపాడు గ్రామానికి చెందిన జనసైనికుడు శివ కృష్ణ ఆత్మహత్య చేసుకున్నాడు అనే వార్త స్థానిక జనసేన శ్రేణుల ద్వారా తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మేడ గురుదత్ ప్రసాద్ వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా జనసేన పార్టీ తరపున అండగా ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాజానగరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బత్తిన వెంకన్న దొర, కో-కన్వీనర్ నాగవరుపు భానుశంకర్, రాజానగరం మండలం యూత్ ఐకాన్ పల్లా హేమంత్, రాజానగరం నియోజకవర్గం వీరమహిళ సంద్యాల లక్ష్మి, మారుకుర్తి శ్రీను, ఆదర్శ్, వాల్లేపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టు నియోజకవర్గ జనసేన కార్యవర్గ సమావేశం

శతఘ్ని న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం, తవనంపల్లి మండల జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన జనసేన కార్యవర్గ సమావేశంలో పలు అంశాల మీద చర్చించడం జరిగింది. సమావేశంలో ముఖ్యంగా రాబోవు రోజుల్లో మన పార్టీని ఎలా బలోపేతం చేయాలి అనే అంశం మీద చర్చించి ఆ తరువాత మండలంలోని నాలుగు పంచాయతీలలో జెండా ఆవిష్కరణ చేసేలాగా నిర్ణయం తీసుకున్నారు. ప్రతివారం రెండు పంచాయతీలలో తిరిగి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్లే లాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్, జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య మండల అధ్యక్షులు రాజశేఖర్ @ శివ, మండల ఉపాధ్యక్షులు పూర్ణచంద్ర, బంగారుపాళ్యం, మండల ఉపాధ్యక్షులు బాలసుబ్రహ్మణ్యం, మండల ప్రధాన కార్యదర్శులు ఉదయ్ కుమార్ అనిల్, అజిత్, శశాంక్, నాగేంద్ర, పృధ్వి, కార్యదర్శులు కొండేపల్లి మనీ, సత్య, జగన్నాథం, లోహిత్ . సీనియర్ నాయకులు చిన్న, నాలుగు పంచాయతీల జనసైనికులు మరియు సోషల్ మీడియా యాక్టివిస్ట్ విశ్వతేజ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

ఏటూరు రోడ్డు ప్రమాదం బాధాకరం.. కదిరి శ్రీకాంత్ రెడ్డి

శతఘ్ని న్యూస్: కదిరి: కడప– తాడిపత్రి ప్రధాన రహదారిపై ఏటూరు గ్రామం దగ్గర చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృత్యువాతపడటం ఎంతో దిగ్భ్రాంతి గురి చేసిందని నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని వస్తున్న భక్తులు ఈ విధంగా ఘోర ప్రమాదం పాలవడం విషాదకరమని మృతుల కుటుంబాలకు జనసేన పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు విజ్ఞప్తి చేశారు.

మునుగోడు మండల జనసేన పార్టీ నూతన కమిటీ నియామకం

శతఘ్ని న్యూస్: మునుగోడు నియోజకవర్గ పరిధిలోని మునుగోడు మండల జనసేన పార్టీ నూతన కమిటీ నియామకం జరిగింది. నియమితులైన నాయకులకు నియామకపత్రాలను అందజేసి ఈ సందర్భంగా మునుగోడు మండల కమిటీలో నియమితులైన ప్రతి ఒక్కరికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

మోటురి దంపతుల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం కలెక్టరేట్లో సోమవరం వేసవికాలంలో విపరీతమైన ఎండలతో ప్రజల దాహం తీర్చడానికి తొమ్మిదవ వారం చిందాడగరువు ఎం.పి.టి.సి మోటురి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతులచే స్పందన కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండ వేడి తట్టుకోలేక అల్లాడుతున్న ప్రజలఅందరికీ దాహం తీర్చారు. ఈ కార్యక్రమంలో అమలాపురం టౌన్ సీ.ఐ, జె.ఎస్.పి నాయకుడు లింగోలు పండు, కొప్పుల నాగ మానస, పేరూరు ఎంపీటీసీ పనస బుజ్జి, ఏ ఎస్ ఐ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

మంగళవారం, 16 మే 2023



రాష్ట్రాన్ని జగనసుర గ్రహణం నుండి ప్రజల్ని కాపాడే శక్తి పవన్ కళ్యాణ్ కే ఉంది: గాదె

శతఘ్ని న్యూస్: గుంటూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి పట్టిన గ్రహణం అని... దాన్ని వదిలించి రాష్ట్ర ప్రజలను కాపాడే శక్తి ఒక్క పవన్ కళ్యాణ్ గారికే ఉందని జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. అకాల వర్షాలతో రాష్ట్రములో రైతులు పరిస్థితి చాలా దారుణంగా ఉంటె ముఖ్యమంత్రికి చీమకుట్టినట్లు కూడా లేదని తాడేపల్లి ప్యాలెస్ వదిలి బయటకు రాలేదని విమర్శించారు. జనసేన అధినేత రైతులకు అండగా నిలబడితే తగుదునమ్మా అంటూ పాలేరు మంత్రులు పనిగట్టుకుని ఎగేసుకొని మైకులు ముందు వచ్చి వాగుతున్నారని అన్నారు. మీకు చిత్త శుద్ధి ఉంటె రైతులను త్వరగా ఆదుకోవాలని అన్నారు. రైతులకు కనీసం నీటి వసతి కల్పించకుండా. వారి కష్టాలను పట్టించుకోకుండా పవన్ కళ్యాణ్ ని తిట్టడమే అంబటి రాంబాబు పనిగా పెట్టుకున్నాడని. గాదె అన్నారు. పోలవరం ప్రాజెక్టుని గాలికి వదిలేసి. నేరేడు తోటల్లో రెస్ట్ తీసుకునే నీకు కళ్యాణ్ గారిని విమర్శించే స్థాయి లేదని అన్నారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతే వ్యవసాయ శాఖ మంత్రి ఎక్కడ ఉన్నాడో కూడా తెలియని పరిస్థితి ఉందని అన్నారు. కనీస మద్దతు ధర ఇస్తానని చెప్పి ఈ రోజున ప్రభత్వం చేతులెత్తేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు, నారదాసు రామ చంద్ర ప్రసాద్, శిఖా బాలు, దాసరి వెంకటేశ్వరరావు, నెల్లూరు రాజేష్, హుస్సేన్, తన్నీరు గంగరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మామిడి రైతుల ఆవేదనను పట్టించుకోని జగన్మోహన్ రెడ్డి: రెడ్డి అప్పలనాయుడు

శతఘ్ని న్యూస్: ఏలూరు: ఆంధ్రప్రదేలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట దెబ్బతిన్న మామిడి రైతులను ఆదుకోవడంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఉభయగోదావరి జిల్లాల జనసేన పార్టీ అధికార ప్రతినిధి నాయుడు ఆరోపించారు. సోమవారం ఏలూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏలూరు జిల్లాలో కారణంగా మామిడి రైతులు 85 శాతం పూర్తిగా నష్టపోయారని అన్నారు. ఏలూరు జిల్లాలో నూజివీడు, చింతలపూడి, నియోజకవర్గాల్లో ఎక్కువగా మామిడి రైతులు పంట నష్టపోయారని, రైతులను ఆయా నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యులు, పంట నష్ట పోయిన రైతన్నలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిపించాల్సింది బాధ్యతను విస్మరించారని ఆరోపించారు. అకాల వర్షాలు కారణంగా మామిడి రైతులు మామిడికాయలు రాలిపోయి, రాలిపోయిన మామిడికాయలు కుళ్లిపోయి మామిడి రైతాంగం ఉభయ గోదారి జిల్లాల్లో తీవ్రంగా నష్టపోయిందని, పంట నష్ట వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతన్న ఆదుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గాల శాసనసభ్యులు పై ఉన్నప్పటికీ, వారు మామిడి రైతుల పట్ల ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారని, ప్రభుత్వ అధికారులు సైతం పంట నష్ట వివరాలను సేకరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న వాణిజ్య పంటలైన, వరి, మామిడి, ఉద్యాన పంటల రైతాంగాన్ని ఆదుకోకుండా దున్నపోతుపై వర్షం కురిసినట్లు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జనసేన ఏలూరు నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నగేష్, పార్టీ నాయకులు 34 వ డివిజన్ ఎన్. శ్రీకాంత్, 17వ డివిజన్ నాయకులు వల్లూరు శ్రీకాంత్, 25వ డివిజన్ వరి కోటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే జనసేన లక్ష్యం

శతఘ్ని న్యూస్: ఆమదాలవలస నియోజకవర్గం: బూర్జ మండలం, సింగన్నపాలెం గ్రామానికి చెందిన చల్లా లితిష బ్రెయిన్ మారొ ఫెయిల్యూర్ తో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కొత్తకోట నాగేంద్ర(బుర్జ మండల అధ్యక్షులు) ఆధ్వర్యంలో, కొల్ల జయరామ్, ఎంపిటిసి విక్రమ్, తులగాపు మౌలీ, కిల్లానా నరేష్, తులగాపు తిరుపతి రావు, గేదెల వాసు, మహేష్ మరియు జనసైనికులు, ఊరు పెద్దలు, యువత సహకారంతో తమవంతు సహాయంగా రూ 20000/ ఆపరేషన్ నిమిత్తం ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పార్టీ పరంగా మరింత సహాయం చేయడానికి కృషి చేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

రాబోయే ఎన్నికల్లో వైసీపీకి సమాధి కట్టే రోజులు దగ్గర పడ్డాయి: గంగారపు రాందాస్ చౌదరి

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామంలో మదనపల్లె తంబాలపల్లి, పీలేరు, పుంగనూరు ప్రజల నినాదం ఒకటే. మనం జన్మించిన నేల మనం నడయాడిన నేల మనం మరణిస్తే మట్టిలో కలిసే నేల తల్లితో సమానం. అటువంటి మన మదనపల్లికి అవమానం జరిగింది. మదనపల్లికి అన్ని సదుపాయాలు హంగులు ఉన్న జిల్లా కేంద్రం చేయకుండా వేరే ప్రాంతానికి తరలించకపోవడం మదనపల్లి చుట్టూ ప్రాంతాల ప్రజల ఆత్మగౌరవం దెబ్బతినడం వలన రాబోయే ఎన్నికల్లో ఈ నాలుగు నియోజకవర్గాల ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, జిల్లా కేంద్రం చేయకపోగా విపక్షాల అందరి మీద కేసులు బనాయించి కోర్టుల చుట్టూ తిప్పుతూ వేధింపులకు గురిచేస్తూన్నారని, రాబోయే ఎన్నికల్లో అన్ని విపక్షాలు కలిసి వైసీపీకి సమాధి కట్టే రోజులు దగ్గర పడ్డాయని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి పేర్కొన్నారు.

అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న కార్పొరేటర్ దల్లి గోవింద రెడ్డి

శతఘ్ని న్యూస్: గాజువాక నియోజవర్గం 64వ వార్డు కార్పొరేటర్, జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవిందరెడ్డి గాజువాక నియోజవర్గం 64వ వార్డు యారాడ గ్రామం స్మశాన వాటికను 40లక్షలు రూపాయల నిధులతో సోమవారం శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం స్మశాన వాటిక యొక్క పరిసర ప్రాంతాల్లో పరిశీలించడం జరిగింది. ఇన్ని సంవత్సరాల కాలంలో స్మశాన వాటిక అభివృద్ధి జరుగుతున్నందుకు.. యారాడ గ్రామం ప్రజలు స్వచ్ఛంద నాయకులు గోవింద రెడ్డి ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై దృష్టి సాధించేవాడు ప్రజల్లో ఉంటారని. ప్రజల శ్రేయస్ కోసం పాటుపడతారని.. ఆయన ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి సిహెచ్ ముసలయ్య, మెగా నూకరాజు, యారాడ జనసేన సీనియర్ నాయకులు సత్యాల నగేష్, బంక సాయికుమార్, పిళ్ళా వెంకటేష్, బంక అప్పారావు, గ్రామ పెద్దలు బంక సన్యాసిరావు, అచ్చిబాబు, రెడ్డి సన్యాసిరావు, బాయన శివ, సత్యాల పైడిరాజు, ఊరుకుటి సూర్యనారయణ మరియు గ్రామస్తులు వాలంటీర్స్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 16 మే 2023



"జాతర" లా జరిగిన కంబాల కుంట జనసేన "ఆత్మబంధు" యాత్ర.. 18వ రోజు

శతఘ్ని న్యూస్: రైల్వేకోడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రతి ఇంటికి చేర్చుతూ, ప్రతి గుండెను తాకుతూ సాగుతున్న ఆత్మబంధు యాత్ర ఆదివారం పెనగలూరు మండలం, కంబాల కుంట గ్రామంలో యర్రంశెట్టి హరి రాయల్, గొబ్బూరు హరి పర్యవేక్షణ లోదిగ్విజయంగా జరిగినది. యువత అధిక సంఖ్యలో కదిలి రాగా.. అడుగడుగునా స్వాగత సత్కారాలతో డప్పు వాయిద్యాలతో, బాణా సంచా మోతలతో జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అనే నినాదాలతో కమ్మాల కుంట గ్రామం మారు మ్రోగింది. ఇంటింటి ప్రచారం అనంతరం సభ నిర్వహించారు. అనంతరం పాల్గొన్న ప్రతి ఒక్కరికీ భోజన ఏర్పాట్లు అద్భుతంగా నిర్వహించారు. సభలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, సీనియర్ నాయకులు జోగినేని మణి, గందంశెట్టి దినకర్ బాబులు మాట్లాడి దిశా, నిర్దేశం చేసారు. ప్రత్యేకించి జనసేన పార్టీ, కువైట్ సభ్యులను అభినందించారు. గ్రామ పెద్దలను కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి పవన్ కళ్యాణ్ గారికి ఒక్క అవకాశం ఇవ్వాలని కరపత్రములతో ప్రచారం సాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, నల్లంశెట్టి యానాదయ్య, జోగినేని మణి గంధంశెట్టి దినకర్ బాబు, మాదాసు నరసింహ, పగడాల మణి ప్రసాద్, కారపు ప్రకాష్, బీదమ్ నవీన్ కుమార్, సవరం సాయినాథ్, మాదాసు శివ, తిమ్మాయపాలెం చిరంజీవి, స్థానికనాయకులు, గంటా రమేష్ రాయల్, గొబ్బూరి హరి, ఏనుగుల శివ, చంద్రగిరి రమణ, వెంకటేష్, మొలకల సాయి, అబ్బిగారి గోపాల్, వినోద్, కళ్యాణ్, తేజ, గుత్తి మోహన, శివ, గోవర్దన్, కునేపల్లి సాయి, హరి, బొడ్డు గంగాధర్, బత్తల పంశీ, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదం బాధితులకు సహాయం అందించిన జ్యోతుల శ్రీనివాసు

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం, పిఠాపురం టౌన్ నందు 1 వార్డు అగ్రహారం నందు ఏడిద సూర్యకాంతం తాటియాకుల ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. ఇంటి నందు గల అన్ని నిత్యవసర వస్తువులు, బట్టలు సర్వం కాలిపోయి నిరాశ్రయులుగా సహాయార్థులుగా సహాయం కొరకు ఎదురుచూస్తూన్న సందర్భంలో పిఠాపురం చెందిన దళితసంఘ వైస్ ప్రెసిడెంట్ వేమగిరి రమేష్ పౌన్ ద్వారా జనసేన నాయకులు మరియు వ్యవస్థాపక అధ్యక్షులు సాయిప్రియ సేవాసమితి జ్యోతుల శ్రీనివాసుకి అగ్నిప్రమాదం విషయం తెలియజేయగా జ్యోతుల శ్రీనివాసు వెంటనే స్పందించి సోమవారం సాయంత్రం అగ్నిప్రమాద బాదితులైన ఏడిద సూర్యకాంతం కు కాలిపోయిన ఇంటికి బియ్యం, కిరణసామాన్లు, దుప్పట్లు, నగదు ఆమెకు అందించారు. జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ఏడిద సూర్యకాంతం ఇల్లు పునర్నిర్మాణం చేసుకొనే సందర్భంలో నాకు తెలియజేస్తే నేను తగు ఆర్థికసహాయం చేస్తామని హామి ఇచ్చారు. ఈ సహాయ కార్యక్రమంలో వేమగిరి రమేష్, జనసేన పిఠాపురం నగర నాయకులు అల్లం కిషోర్, ఏడిద రాము, రాజు, పెద్దాడ శేఖర్, వేమగిరి శ్రీను, అల్లం శ్రీను, వి శ్రీకాంత్, జ్యోతుల సీతరాంబాబు, గంటా గోపి, జ్యోతుల వాసు, కొలా నాని తదితరులు పాల్గొన్నారు.

పవన్నన్న ప్రజా బాట 42వ రోజు

శతఘ్ని న్యూస్: వైజాగ్ సౌత్: దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవన్నన్న ప్రజా బాట కార్యక్రమం 42వ రోజుకు చేరుకుంది. దక్షిణ నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. వెళ్లిన ప్రతిచోట ప్రజలు సాదరంగా స్వాగతం పలుకుతున్నారు. 41వ వార్డు మరియు 39వ వార్డులో 42వ రోజు పవన్నన్న ప్రజా బాటలో భాగంగా ఇద్దరు వధువులకు మామిడి దేవికి మరియు వారణాసి ప్రవళిక కి పట్టుచీర, బంగారు తాళిబొట్టు, పసుపు, కుంకుమ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తను వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. దక్షిణ నియోజకవర్గంలో తాను చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు మంచి కోరి తాను చేస్తున్న ప్రతి కార్యక్రమం విజయవంతం కావడం ఆనందంగా ఉందన్నారు. తను ప్రజల మనిషినని, ప్రజల పక్షానే ఎప్పుడు ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు వీరేంద్ర, రఘు, ప్రణీత్, తెలుగు అర్జున, ఆంటోనీ శేఖర్, ప్రసాద్, అనిల్, తెలుగు లక్ష్మీ, కుమారి, దుర్గ, అప్పారావు, వరద శ్రీను, కేదార్నాథ్, బదిరీనాథ్, గాజుల శ్రీను, రామారావు, రాజు, లలిత, మంగ తదితరులు పాల్గొన్నారు.

బచ్చల రామారావు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, టెక్కలి నియోజకవర్గం, సంతబొమ్మాలి మండలం సీతానగరం గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన బచ్చల రామారావు కుటుంబానికి శ్రీకాకుళం జిల్లా నాయకులు పేడాడ రామ్మోహన్ రావు మరియు టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్ మరియు జనసేన నాయకులు సీతానగరం యూత్ అసోసియేషన్స్ సమక్షంలో ఆర్థిక సహాయాన్ని (రూ లు 60000) అందజేయడం జరిగింది. భవిష్యత్తులో ఈ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సహాయ కార్యక్రమంలో జనసేన నాయకులు లింగూడు కుమారస్వామి, పేడాడ త్రివేణి రావు, బుడ్డ గవరయ్య, ఆబోతు వెంకటరమణ, గద్దయ్ భాస్కరరావు, లింగుడు భీమారావు, ఇలపండ రమేష్, కొత్తూరు హరి, ధర్మ, కిరణ్, యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లింగూడు గిరి వర్మ, వైస్ ప్రెసిడెంట్ వాడరేవు సింహాచలం పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 16 మే 2023

తెలంగాణలో మరో 3 నియోజకవర్గాలకు కార్యనిర్వాహకుల నియామకం

శతఘ్ని న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గానూ గతంలో 29 నియోజకవర్గాలలో కార్యనిర్వాహకులను ఎంపిక చేయగా రాజాగా మరో 3 నియోజకవర్గాలకు కార్య నిర్వాహకులను నియమిస్తున్నట్లు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ నేమూరి శంకర్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ తెలంగాణ కార్యవర్గం కసరత్తులు చేస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం తెలంగాణ కార్యవర్గం ఆ దిశగా పని చేస్తున్నారని తెలిపారు.

3 నియోజకవర్గాల కార్య నిర్వాహకులు

వరంగల్ (పడమర) నియోజకవర్గం భైరి వంశీకృష్ణ
వరంగల్ (తూర్పు) నియోజకవర్గం బాలు గౌడ్
పాలకుర్తి నియోజకవర్గం– వి. నగేష్

జనవాణి – జనచైతన్య యాత్ర 7వ రోజు

శతఘ్ని న్యూస్: చీపురుపల్లి నియోజకవర్గం చీపురుపల్లి మండలం కారకం పంచాయతీ కారకం గ్రామాల్లో మంత్రి గణేష్, మహంతి భాషా, కురుమినెల్లి గోపి, గుడ్ల అనిల్, యలకల రాంబాబు, యాలకల గోవింద్, బొడసింగి రామకృష్ణ మరియు గ్రామ జనసైనికులు ఆధ్వర్యంలో 7వ రోజు జనవాణి – జనచైతన్య యాత్రలో భాగంగా కారకం గ్రామంలో ప్రతి గడపకు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను, ఆశయాలను, మేనిఫెస్టో తీసుకెళ్లడం జరిగింది. మరియు ముఖ్యంగా రైతులు పండించే పంటకి ధర మరియు గిడ్డంగులు కల్పించమని, వెళ్లిన ప్రతి ఇంటిలో చాలా సమస్యలు వివరించారు. పరిష్కరించమని గ్రామ ప్రజలు వారి సమస్యలను తెలియపరిచారు. అలాగే గ్రామంలో మాకు ఊహించని అశేషమైన ప్రజల స్పందన లభించింది ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ కి ఒక అవకాశం ఇద్దాం అనే మాటే వినిపిస్తుంది గ్రామం మొత్తం ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకారం లభించినందున పవన్ కళ్యాణ్ తరపున కృతజ్ఞతలు ఇలాగే మిగిలిన నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో కూడా పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ఆశయాలను సామాన్య ప్రజల కోసం ఆయన ఏం చేస్తారో అన్నది ప్రతి ఒక్కరికి తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీపురుపల్లి నియోజకవర్గం జనసైనికులు పెద్ది వెంకటేష్ ,బోడసింగి రామకృష్ణ, గేడ్డి గొల్లబాబు, చందక బాలకృష్ణ, బాకూరి శ్రీను, లెంక జగదీశ్ , రామునాయుడు,పైడితల్లి, గిడిజాల చిరంజీవి, విసినిగి శ్రీను, రౌతు కృష్ణవేణి, మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

ఇంటింటికి జనసేన కార్యక్రమాన్ని ప్రారంభించిన బొర్రా వెంకట అప్పారావు

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, నకరికల్లు మండలం, కుంకలగుంట గ్రామంలో జనసేన పార్టీ సిద్ధాంతాలను, జనసేనాని ఆసయాలను ప్రజలకు తెలియజేయడం కోసం పల్లెగ్రామాలలో ఇంటింటికి జనసేన అనే కార్యక్రమాన్ని సత్తెనపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది. కార్యక్రమంలో బాగంగా.. భాగంగా సోమవారం కుంకలగుంట గ్రామంలో మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుంకలగుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో బొర్రా వెంకటఅప్పారావు గారి చేతులమీదుగా జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా బొర్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ జనసేన పార్టీ అనేది ఒక కులానికొ ఒక మతానికో చెందింది కాదు అని చాటి చెప్పడానికి ఈరోజు ఈ కుంకలగుంట గ్రామంలో ఎస్సీ కాలనీలో జెండా ఆవిష్కరణనే ఒక ఉదాహరణ అని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పార్టీలో కాపులే కాదు అన్ని కులాలు కూడా ఐక్యమత్యంతో కలిసి రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ గారిని సీఎంగా చేసే దిశగా అడుగులు వేయాలని, శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచన విధానాలని తన మాటని ప్రతి ఒక్కరం గౌరవించి తన అడుగుజాడల్లో మనందరం కలిసి మెలిసి గ్రామ గ్రామాల్లో పార్టీ అభివృద్ధి చందేలా అందరూ కలిసికట్టుగా సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో జనసేన పార్టీ ఎస్సీ నాయకులతో కలిసి ప్రజలతో మమేకమవుతు వారి యొక్క ఇబ్బందులు కష్టాలను తెలుసుకుంటూ గత ప్రభుత్వం హామీలు ఏవైతే ఇచ్చినో ప్రజలను మోసం చేసి అధికారులకు వచ్చిందో వచ్చిన తర్వాత ప్రజలను ఎలా హింసిస్తుందో అడుగుతూ తెలుసుకుంటూ ప్రభుత్వం యొక్క అన్యాయాన్ని అరికడుతూ ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి జనసేన అనే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాలుగు మండలాధ్యక్షులు కౌన్సిలర్ ప్రోగ్రాం కమిటీ నెంబర్స్ మండల వైస్ ప్రెసిడెంట్ మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున జనసైనికులు వీర మహిళలు పాల్గొనడం జరిగినది.

ఉపాధి మరియు ఇతర మౌళిక సదుపాయాలు కల్పించాలి

శతఘ్ని న్యూస్: అరకు నియోజకవర్గం, ముంచింగపుట్టు మండలం, పెదగుడ పంచాయితీ పొడ్డగుడ గ్రామానికి జనసేన పార్టీ అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యులు కొన్నేడీ లక్ష్మణరావు గ్రామ ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పూర్వం నుండి ఇప్పటి వరకు గ్రామ ప్రజలకు ఎటువంటి ఉపాధి అవకాశాలు లేకపోవడం విచారకరమని, నాటు పడవల్లో చేపల వేట చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వం మరియు అధికారులు తక్షణం చొరవ తీసుకుని పోడ్డ గూడ గ్రామ ప్రజలకు ఉపాధి మరియు ఇతర మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

నవతన్ పై క్రమశిక్షణ వేటు

శతఘ్ని న్యూస్: హైదరాబాద్, నవతన్ అనే వ్యక్తిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర బాధ్యులు వేమూరి శంకర్ గౌడ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ తాళ్లూరి రామ్ నవతన్ అనే వ్యక్తిని జనసేన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలనే నిర్ణయం తీసుకున్నారు. క్రమశిక్షణ చర్యల నేపథ్యంలో తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుంది. ఈ క్షణం నుండి నవతన్ అనే వ్యక్తికి జనసేన పార్టీతో, జనసేన పార్టీ కార్యక్రమాలతో ఏ విధమైన సంబంధం ఉండదని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర బాధ్యులు వేమూరి శంకర్ గౌడ్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.



జగన్ పాలనపై అసంతృప్తిగా ఉన్న ప్రజలు

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 16 మే 2023



పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే

నా సేన కోసం... నా వంతు

ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన

PhonePe paytm Google Pay UPI UNIFIED PAYMENTS INTERFACE

7288040505 (or) 7288040505@upi

ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.

NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org

VOTE FOR GLASS /JANASENAPARTY

DOWNLOAD JANASENA ASTHRA
GET IT ON Google Play Download on the App Store

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 16 మే 2023



DOWNLOAD

JANASENA ASTHRA

(For Kriya Members)





JANASENA

GET IT ON Google Play

Download on the App Store

Regards Janasena Party IT Department

/JSPShatagniTeam